


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి 5
శనివారం 01 నవంబర్ 2025

# ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి

- దేశ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఉత్సాహంగా ఐక్యతా ర్యాలీ
- దేశ ఐక్యతకు ప్రతీక ం సర్దార్ వల్లభభాయ్ పటేల్
- ఉక్కుమనిషి స్ఫూర్తితో దేశం ముందుకు సాగుతోంది
- సర్దార్ పటేల్ కల సాకారం ం సమైక్య భారత నిర్మాణం మన బాధ్యత




ధర్మవరం, అక్టోబర్ 31 (అనంత ప్రభ)
భారతదేశపు ఉక్కుమనిషి, జాతి సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఐక్యతా ర్యాలీలలో భాగంగా సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని గాంధీనగర్ శ్రీ మారుతి రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన ర్యాలీ ధర్మవరం కాలేజ్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, వ్యాపారవేత్తలు, పుర ప్రముఖులు, సామాజిక సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులు చేతుల్లో జాతీయ పతాకాలతో, సర్దార్ పటేల్ గారి చిత్రపటాలతో "ఐక్యతే బలం %-% భారత్ మాతా కీ జై" అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రావాల్సి ఉండగా, ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 'మోంథా' తుఫాన్ బీభత్సం సృష్టించిన కారణంగా పలు జిల్లాలలో ఏర్పడిన వైద్య, ఆరోగ్య అత్యవసర పరిస్థితులను పర్యవేక్షించాల్సిన అవసరం దృష్ట్యా, ఆయన విజయవాడలో రాష్ట్రస్థాయి వైద్య నియంత్రణ కేంద్రంలో ఈ పరిస్థితిని మానిటర్ చేయాల్సి వచ్చింది.
అందువల్ల ఆయన ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని బీజేపీ నాయకులు తెలిపారు.
ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ం
"సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశ సమైక్యతకు ప్రతీక. ఆయన నిబద్ధత, దృఢసంకల్పం కారణంగా స్వతంత్ర భారతదేశం ఒకటిగా నిలిచింది. దేశ స్వాతంత్ర్యం తర్వాత 562 దేశీయ సంస్థానాలను భారత సమాఖ్యలో విలీనం చేయడం ఆయన అత్యంత చారిత్రాత్మక కృషి. అందుకే ఆయనను దేశ ప్రజలు 'భారతదేశపు ఉక్కుమనిషి'గా గౌరవంగా పిలుస్తారు" అని పేర్కొన్నారు. "సర్దార్ పటేల్ కేవలం రాజకీయ నాయకుడు కాదుబీ ఆయన దేశ ఐక్యత, పరిపాలనా స్థిరత్వం, ప్రజాసేవకు ప్రతీక. ఆయన కల సాకారం కావాలంటే ప్రతి భారతీయుడు సమైక్యతా భావంతో ముందుకు సాగాలి. ఆయన చూపిన మార్గం మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని అన్నారు.
సర్దార్ పటేల్ స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ'ని నిర్మించడం ఆయన త్యాగాలకు, సేవలకు దేశం ఇచ్చిన గౌరవం. ప్రపంచంలోనే ఎత్తైన 182 మీటర్ల విగ్రహం ఆయన దేశభక్తి, ఐక్యతా సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోంది. "ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జరుపుకునే జాతీయ ఐక్యతా దినోత్సవం మనందరికి భారతదేశ సమైక్యత, సార్వభౌమత్వం, ఏకతా విలువలను గుర్తు చేస్తుంది. దేశ బలం ఐక్యతలోనే ఉందని సర్దార్ పటేల్ గారు చెప్పిన సందేశాన్ని ప్రతి పౌరుడు మనసులో నిలుపుకోవాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం పోతుకుంట లో ఉన్న సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ప్రోగ్రామ్ ఇన్చార్జ్ అమర దేవేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, పట్టణ మరియు మండలాల అధ్యక్షులు, లలిత నాట్య కళాక్షేత్రం వారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ కేహెచ్ డిగ్రీ కళాశాల వాసవి జూనియర్ కళాశాల సాయి కృప జూనియర్ కళాశాల, సత్య కృప డిగ్రీ కళాశాల, పద్మావతి ఉమెన్స్ డిగ్రీ కళాశాల, శ్రీ సాయి డిగ్రీ కళాశాల, వివేకానంద డిగ్రీ కళాశాల, పిసిఎంఆర్ హైస్కూల్, లయోలా హై స్కూల్, జీవన్ జ్యోతి హై స్కూల్, జీవానంద హై స్కూల్, వైద్య బృందం, మెప్మా బృందం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి ప్రభుత్వ చెరువు పై నిగ్గు తేల్చండి, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి

- నాడు బ్రిటిష్ కాలంలో వంకలు, వాగులు గుర్తించడం మర్చిపోయారా
- చెరువు భూమి పట్టాగా మారిన తర్వాత వంకలు వాగలు, చెరువులు ఏర్పడ్డాయా
- 1979 లో ప్రభుత్వ చెరువు భూమికి పట్టా ఇవ్వడానికా రద్దు చేశారా
- చెరువు భూమి కబ్జాకు గురి అయిందని రద్దు చేశారా
- సర్వే నెంబర్ 93 ను నిగ్గు చేర్చాలంటూ మాజీ ఎమ్మెల్యే కలెక్టర్ కు వినతి



కూడేరు అక్టోబర్ 31 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి రెవిన్యూ నందు నాడు బ్రిటిష్ కాలంలోనే మొట్టమొదటిగా సర్వే చేపట్టినప్పుడు ప్రజాప్రయోజనాల కోసం బ్రిటిష్ వారు వంకలు, వాగులు, గుట్టలు, చెరువులు, ప్రభుత్వ భూముల, పోరంబోకులుగా భూమిని విభజించి భూమిపై ఏ స్థితి ఉన్నది... అదే యథాస్థితిని బ్రిటిష్ వారు ఉన్నది ఉన్నట్టుగా విలేజ్ మ్యాప్లను ఏర్పాటు చేసి ఎఫ్ఎంబిలను గీయడం జరిగింది. దేశవ్యాప్తంగా బ్రిటిష్ వారు వంకలు వాగులు చెరువులను, నీటి వనరులను గుర్తించి రెవెన్యూ రికార్డుల్లో పొందుపరిచారు. నేటికీ బ్రిటిష్ సర్వే ను ఆధారంగానే రెవిన్యూ రికార్డులు నడుస్తా ఉన్నాయి. అయితే సోత్రియులము మేమేనని యావదాస్తికి వారసుల మేమేనని అని చెప్పుకుంటున్న వారికి ప్రకృతి విపత్తులతో గ్రామ గ్రామాలను ముంచేయడానికి మీకేమైనా పట్టా ఇచ్చారా.. చెరువు భూమి పట్టాగా మారిన తర్వాత వంకలు వాగులు నీటి వనరులు ఏర్పడ్డాయా... లేక వంకలు వాగులు, చెరువులు ఏర్పడక ముందే పట్టా పొందారా... నాడు ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు బ్రాహ్మణపల్లి పరిసర ప్రాంతాలంతా ప్రకృతి విపత్తుల నీటి వనరులతో ముంచి వేయడానికి మీకు ఏమైనా పట్టా ఇచ్చారా అన్నది సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అయితే బ్రిటిష్ కాలంలోనే దేశవ్యాప్తంగా చెరువులు నీటి వనరులుగా గుర్తించిన వారు నిజంగా బ్రాహ్మణపల్లి చెరువును మర్చిపోయారా అన్నా పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయని మరి 1977 రీ సర్వే చేపట్టినప్పుడు 1979లో పేర్ అడంగల్ నందు నాడు బ్రిటిష్ వారు గ్రామపటములను ఫీల్డ్ మెజర్మెంట్ మ్యాపులలో ప్రభుత్వ చెరువుగా గుర్తించనా... చెరువు భూమి కబ్జాకు గురి అయిందని రద్దు పరచారా..... లేక... నాటి బ్రిటిష్ రూల్స్ ప్రకారం ప్రభుత్వ చెరువుగా యథాస్థితిని కొనసాగించడానికి రద్దు చేశారా అన్నది నిగ్గు తేల్చాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి శుక్రవారం రోజు కలెక్టర్ ను కోరారు. కాలక్రమేనా ప్రభుత్వ నీటి వనరులు బ్రిటిష్ లూథర్ఫర్డ్ కాలంలోనే నీటి వనరులుగా గుర్తించిన భూములు కబ్జా కోరల్లో చిక్కుకున్నట్లు నాడు రెవెన్యూ శాఖ గుర్తించి సోత్రం భూముల విషయంపై 1956 - 55 ఇనాము రద్దు చట్టం ప్రకారం ఇనామ్ ల్యాండ్ కమిషనర్ 1977 మధ్యలో కాలంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయగా నాడు జరిగిన అవినీతి అక్రమాలకు అడ్డుకట్టు వేయాలని ఎఫ్ ఎల్ ఆర్ నందు నమోదు చేసిన మరియు రెవెన్యూ గ్రామ పటమును రూపొందించి భూరీ సర్వే ను నిర్వహించి ఫెయిర్ అడంగల్ మరియు భూరీ సర్వే గ్రామ పటములో చూపిస్తూ గ్రామ కంటాలు, పోరంబోకులు, వాగులు , చెరువులు, బడి, గుడి, గ్రామము, మరియు రోడ్లు, అపరిశుభ్రత భూములు, గయాలు భూములు, బంజరు భూములు గా గుర్తించి సర్వేను మరియు విచారణ 1979 కి పూర్తి చేసి ఇచ్చినా సర్వే డిపార్ట్మెంట్ వారి మొత్తం రిపోర్టును మరియు పేరడంగల్ నివేదికను విచారించి సర్వే నంబర్లు 1 నుండి 191 వరకు విభాగాలుగా విభజించి ప్రభుత్వ చెరువులు ఎఫ్ఎంబిలో నీటి వనరులుగా గుర్తించి బ్రాహ్మణపల్లి చెరువుగా గుర్తించారు. అయితే ఆ విచారణలో ఏమి జరిగిందనేది ఇంతవరకు ప్రజలకు గాని ఆయా గ్రామాలలో ఉన్న వారికి గాని ఎవరికీ ఏం తెలియదు కనుక సోత్రం దారులతో నాలుగు లింకు డాక్యుమెంట్ల ద్వారా 1943లో కొన్నామని ఇప్పటికీ వారే అనుభవం మీద ఉన్నామంటూ ఇందులో ప్రభుత్వాన్ని భూములు ఎక్కడా లేవు అంటూ మొత్తం అన్ని మావే అని చెప్పడం ఈ భూములు అన్ని కూడా సోత్రం భూములే అని చెప్పుకుంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నా తరుణంలో ప్రభుత్వం వారు, రెవెన్యూ వారు, పంచాయతీ వారు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారు, మరియు డిస్టిక్ రిజిస్టర్ వారు, మరియు రెవెన్యూ అధికారులు ఆర్డిఓ , ఎమ్మార్వో , కలెక్టర్ , డిఆర్ఓ, అందరూ కలిసి 1963 నుండి 79 వరకు జరిగిన వివరాలను గుర్తించాలని సమగ్రంగా విచారణ చేసి బ్రాహ్మణ చెరువు భూమిపై నిగ్గు చేర్చాలని కలెక్టర్ ను కోరారు

## పోలీసుల అమరవీరుల వారోత్సవాల ముగింపు రోజున భారీగా కొవ్వొత్తుల ర్యాలీ



అనంతపురం, అక్టోబర్ 31 (అనంత ప్రభ)
విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ప్రదర్శనతో ఘనంగా నివళులర్పించిన జిల్లా పోలీసు యంత్రాంగం. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలు మేరకు... పోలీసు అమరవీరుల సంస్మరణ ఉత్సవాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక క్లాక్ టవర్ వద్ద ప్రారంభమై సుభాష్ రోడ్డు, గిల్డ్ ఆఫ్ సర్వీస్ రోడ్డు, జిల్లా పోలీసు కార్యాలయం చేరుకుని అక్కడ ఉన్న పోలీసు అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర డిజిపి, రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన మా పోలీస్ అమరవీరులకు నివాళులర్పించడం జరిగిందని పేర్కొన్నారు. అక్టోబర్ 21వ తేది నుంచి జిల్లాలో అమర వీరుల స్మారకోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా... జిల్లా వ్యాప్తంగా ఓపెన్ హౌస్, రక్తదాన శిబిరాలు, వ్యాస రచన పోటీలు, ఉచిత వైద్య శిబిరాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, వెంకటేశ్వర్లు, రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్, జగదీష్, దేవానంద్, శేఖర్, ఆర్ ఐ పవన్ కుమార్, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్ ఎస్ ఐ జాఫర్, సిబ్బంది మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 02-11-2025 తేది బలిజ కాపునాడు సంఘాల స్వర్ణోత్సవ సమావేశం




అనంతపురము, అక్టోబర్ 31 (అనంత ప్రభ)
దేశ బాషలందు తెలుగు లెస్సా అని చాటిచెప్పిన ఏకైక వ్యక్తి శ్రీకృష్ణదేవరాయ వారసులైన బలిజ కులస్తులు ప్రతి ఒక్కరూ ఈ స్వర్ణోత్సవ సమావేశాన్ని హాజరుకావాలని పిలుపు
1974లో వంగవీటి రాధాక్రిష్ణమూర్తి (పెద్ద రాధ) గౌరి హత్యానంతరం కాపు, బలిజ, తెలగ, ఒంటరి తదితర ఉపకులాలపై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అణిచివేతలకు అడ్డుకట్ట వేసేందుకు మరియు "జనం సూరీడు" వంగవీటి మోహనరంగా గారు మద్దతుగా స్వర్గీయ మిరియాల వెంకట్రావ్ గారి నాయకత్వంలో నాటి కాపు పెద్దలు చలమల శెట్టి వీరాస్వామి (అంబులు) గారి సమక్షంలో కులపెద్దలు ఆధ్వర్యంలో విజయవాడలో ఒక మహోద్యమానికి తొలి అడుగు పడింది. అనేకమంది పెద్దల ప్రోద్బలంతో దేశంలో కాపులు నివసించే అనేక ప్రాంతాలలో పర్యటించి "కాపు, తెలగ, బలిజ, ఒంటరి తదితర ఉపకులాలన్ని ఒకే సముదాయం... మనమంతా బలిజ కాపు సమాజం" అని చాటిచెప్పారు.
మిరియాల వెంకట్రావ్ గారు నాడు మనందరిని ఒక్కతాటిపై తెచ్చిన ఉజ్వల సామాజికోద్యమ తొలి ప్రస్థానం నేడు 50 వసంతాలు పూర్తి చేసుకొని బలిజ కాపునాడు స్వర్ణోత్సవ సంబరాలకు సిద్ధమయ్యింది. అందులో భాగంగా ఉమ్మడి అనంతపురము జిల్లాలోని బలిజ కులస్తుల ప్రతినిధులతో సమావేశమునకు సిద్ధమయ్యింది. దీనికి ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఉన్న బలిజ కులస్తులందరూ సమావేశమునకు హాజరై జయప్రదము చేయవలసినదిగా కోరుచున్నాము.
తేది: 02-11-2025 తేది ఆదివారం, ఉదయం 10-00 గం ||లకు వేదిక: : చలమారెడ్డి ఫంక్షన్ హాల్, గుత్తి రోడ్డు, అనంతపురము.
విందు మధ్యాహ్నం 1-30 నిఎఎలకు ఇట్లు : బలిజ కాపునాడు సంఘం రాయలసీమ 5వ జోన్, అనంతపురము జిల్లా కమిటి. :9440707486, 8099188888, 9550698777, 9440093022.
02-11-2025వ తేది ఆదివారం ఉదయం 9-00 గంటలకు యూత్ బైక్ ర్యాలీ పవర్ ఆఫీస్, బళ్ళారి రోడ్ నుండి ద్వారకా ఫంక్షన్ హాల్ వరకు (శ్రీ కృష్ణదేవరాయుల విగ్రహానికి పాలాభిషేకం (పిటిసి దగ్గర)

## కసాపురంలో నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకపూజలు



గుంతకల్లు, అక్టోబర్ 31 (అనంత ప్రభ)
గుంతకల్లు మండలం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంతకల్లు మండలం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ రాజగోపుర శిఖరంపై కలశం ప్రతిష్ట కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథిగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఇతర ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు,బండారు శ్రావణి, అమిలినేని సురేంద్రబాబు ,పరిటాల సునీత కు స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,స్థానిక ప్రజాప్రతినిధులు పూర్ణా కుంభ మేళాలతో వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఆలయ పూజారులు ప్రత్యేక స్వాగతం పలికారు.
కసాపురంలో నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి పూర్ణకుంభ మేళాలతో వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఆలయం చుట్టూ ఊరేగింపుగా ఆలయ ప్రదక్షణ చేశారు.
నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ పూజారులు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యేలకు స్థానిక శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు

## ముఖ్యమంత్రి గారి పర్యటన ఏర్పాట్లను పరిశీలన



శ్రీ సత్య సాయి జిల్లా, అక్టోబర్ 31 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి జిల్లా తలుపుల మండలం పెద్దన్నగారి పల్లెలో.. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీ ఏ శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే శ్రీ కందికుంట వెంకటప్రసాద్ లతో కలిసి గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖమాత్యులు శ్రీమతి సవితమ్మ. హెలిపాడ్ మరియు ప్రజా వేదిక బహిరంగ సభ వద్ద చేస్తున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు.

ముఖ్యమంత్రి గారి కార్యక్రమ ఏర్పాట్ల నిమిత్తం తీసుకున్న చర్యలను, భద్రత ఏర్పాట్లను వివరించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ. ఈ సందర్భంగా ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు అన్ని సమన్వయంతో పూర్తి చేసి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు సూచించిన మంత్రులు.

## ముతవల్లిగా ఎన్నికైన మాణిక్యం బాబా



కొత్తచెరువు, అక్టోబర్ 31 (అనంత ప్రభ)

కొత్తచెరువులో ముస్లింల 30 సంవత్సరాల కల నెరవేరిందని మాజీ సర్పంచ్, హజరత్ మస్తాన్ వలి దర్గా కమిటీ ముతవల్లి మాణిక్యంబాబా తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువులో మాణిక్యం బాబాకు హజరత్ మస్తాన్ వలి దర్గా కమిటీ ముతవల్లిగా ఎంపికైనట్లు వక్ఫ్ బోర్డు ద్వారా ఆదేశాలు అందడంతో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా ఇమామ్ మౌజన్ మత పెద్దలు, ముస్లిం గ్రామ పెద్దలు కలిసి దర్గాలో హాజరత్ మస్తాన్ వలి సమాధికి చాదర్ సమర్పించారు. అనంతరం దర్గా ఆవరణలో దువ్వా చేశారు. మాణిక్యం బాబా అక్కడ నుంచి ముస్లిం పెద్దలతో కలిసి వెళ్లి పట్టణంలోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాణిక్యం బాబా మాట్లాడుతూ. తాను వక్ఫ్ బోర్డ్ ద్వారా దర్గా కమిటీ ముతవల్లిగా ఎంపికవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఇది పట్టణంలోని ముస్లింల 30 ఏండ్ల కళ అని తెలిపారు. గతంలో ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు దర్గాకి ముతవల్లిగా ఉండి ముస్లింల అభివృద్ధి కుంటిపడేలా వ్యవహరించారని మాణిక్యం బాబా తెలిపారు. నేడు ఎమ్మెల్యే, మాజీ మంత్రి చొరవతో తాను ముతవల్లిగా ఎంపికవ్వడం జరిగిందని, రానున్న రోజుల్లో పేద ముస్లింల అభివృద్ధికి, దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి దక్కడానికి సహకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, వక్ఫ్ బోర్డు అధికారులకు మాణిక్యం బాబా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్వర్, సైకిల్ షాప్ బాబా, చెప్పుల షాప్ షఫి, వెల్డింగ్ షాప్ నబి,సోహెల్, మౌజన్లు, ఇమామ్లు, షామీర్, రోషన్, మొహమ్మద్, మెకానిక్ అబ్బు, షబ్బీర్, కొత్తచెరువు గ్రామం ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వజనాస్పత్రికి 12 లీటర్ల తల్లిపాలను దానం చేసిన బాలింత



అనంతపురం , అక్టోబర్ 31 (అనంత ప్రభ)

తన శిశువుకు పాలను పట్టిన తర్వాత మిగులు పాలతో నవజాత శిశులు ఆకలి తీర్చే అవకాశం ఉన్నా.. చాలా మంది బాలింతలు ముందుకు రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఓ గ్రామీణ బాలింత తన పాలను దానం చేసి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 4న మరుట్ల గ్రామానికి కెందిన నవీన్‌కుమార్ భార్య లావణ్య సర్వజనాస్పత్రిలో మగ శిశువుకు జన్మనిచ్చింది. పుట్టిన బిడ్డకు పాలు ఇచ్చిన తర్వాత మిగులు పాలను మదర్ మిల్క్ బ్యాంక్‌కు ఇవ్వడం ద్వారా తల్లి పాలు తక్కువగా ఉన్న శిశువులకు అందించి ఆకలి తీర్చవచ్చునని బాలింతలకు డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలత పర్యవేక్షణలో న్యూట్రీషియనిస్టు పల్లవి, సిబ్బంది రాధ అవగాహన కల్పించారు. ఈ అంశంపై చైతన్యం పొందిన లావణ్య విషయాన్ని వెంటనే తన భర్తకు తెలిపి ఆయన అంగీకారంతో అడ్మిషన్‌లో ఉన్న సమయంలో రోజూ తన బిడ్డకు పాలను ఇచ్చిన తర్వాత మిగిలిన పాలను మదర్ మిల్క్ బ్యాంకుకు అందించారు. ఇదే స్ఫూర్తితో డిశ్చార్జ్ అనంతరం ఇంటికి వెళ్లిన తర్వాత కూడా ఆమె కొనసాగిస్తూ పాలను తీసి భద్రపరుస్తూ వచ్చారు. సమాచారం అందుకున్న డిప్యూటీ ఆర్ఎంఓ హేమలత, న్యూట్రీషినిస్టు పల్లవి, రాధ.. గురువారం మరుట్ల గ్రామానికి చేరుకుని లావణ్య భద్రపరిచిన 12 లీటర్ల పాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా లావణ్య దాతృత్వాన్ని డాక్టర్ హేమలత కొనియాడారు. ఈ పాలను ఐసీడీఎస్ పర్యవేక్షణలో ఉండే అనాథ శిశువులతో పాటు సర్వజనాస్పత్రిలోని ఎస్ఎన్‌సీయూలో అడ్మిషన్‌లో ఉన్న తల్లిపాలు లేని పిల్లలకు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు




## భూరీ సర్వే అవకతవకలపై ఆగ్రహం వ్యక్తం చేసిన రీ సర్వే జాయింట్ డైరెక్టర్



కూడేరు, అక్టోబర్ 31 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని భూ రీసర్వే జరిగిన గ్రామాలలో శుక్రవారం రోజున భూ రీ సర్వే రీజినల్ జాయింట్ డైరెక్టర్ వెంకటేశులు రీ సర్వే జరిగిన, జరుగుతున్న గ్రామాలలో పర్యటించారు. స్థానికంగా జయపురం, కొర్రకోడు గ్రామాలలో రీ సర్వే సమస్యలను అడిగి తెలుసుకొన్న అనంతరం రికార్డులను పరిశీలించారు. స్థానిక రీ సర్వే జరిగిన గ్రామాలలో మండల రీసర్వే అధికారులు సమర్థవంతంగా మరియు సక్రమంగా రి సర్వే నిర్వహించలేదన్న సమస్యలు ఒక ప్రక్క అయితే, రైతుల మధ్య భూ సమస్యలను క్షేత్రస్థాయిలో సరిగా నిర్వహించక పోగ రైతు గట్ల మధ్య సరిహద్దులు చూపించలేదని, ఆన్లైన్లో మాత్రమే చూపిస్తున్నారు అంటూ, అయితే మండల సర్వే అధికారులు మాత్రం చేయి తడపందే పని జరగదు అంటూ....చేయ్యి తడపకపోతే మాత్రం రైతులకు రైతలే, సరిహద్దులు గట్ల మధ్య సరిహద్దు సమస్యలు పరిష్కరించుకోవాలనే మండల సర్వే అధికారుల ఆదేశాలతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారని క్షేత్రస్థాయిలో రైతుల మధ్య సమస్యలను సమర్థవంతంగా చూపులేకపోయారని రీ సర్వే గ్రామాల పర్యటనలో విశ్వసనీయ సమాచారాన్ని తెలుసుకున్న రీ సర్వే జాయింట్ డైరెక్టర్ మండల రీ సర్వే అధికారులను మరియు రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భూ రీ సర్వేలో అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే ఎంతటి వారినైనా ఇంటికి పంపుతామని విశ్వసనీయ వర్గాలు ద్వారా తెలుస్తోంది.

## ప్రతి రైతు ఉద్యానవన పథకాల ప్రయోజనం పొందాలి - సత్యకుమార్ యాదవ్



ధర్మవరం, అక్టోబర్ 31 (అనంత ప్రభ)

ధర్మవరం నియోజకవర్గ రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఉద్యానవన శాఖ పథకాల నుండి పూర్తిస్థాయిలో ప్రయోజనం పొందాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు రైతులకు పిలుపునిచ్చారు.

మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ %-%“రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత. ఇందుకోసం ఫారం పాండ్స్ మరియు ప్యాక్ హౌస్ పథకాలకు దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయి. ఈ దరఖాస్తుల చివరి తేదీ నవంబర్ 5వ తేదీగా నిర్ణయించబడింది. ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి రైతు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం వద్ద ఈ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి” అని తెలిపారు. “ఫారం పాండ్స్ రైతు పొలంలో త్రవ్వబడే చిన్న నీటి నిల్వ చెరువులు. ఇవి వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంలో, ఎండాకాలంలో పంటలకు సాగునీటిని అందించడంలో, భూగర్భ జలస్థాయిని పెంచడంలో ఎంతో ఉపయోగపడతాయి. ఈ పథకం కింద ప్రభుత్వం రైతులకు 50 నుండి 75 శాతం వరకు సబ్సిడీని అందిస్తోంది. పండు తోటలు, కూరగాయల పంటలు పండించే రైతులకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుంది.” అలాగే “ప్యాక్ హౌస్ వ్యవసాయ ఉత్పత్తులను శుభ్రపరచడం, గ్రేడింగ్ చేయడం, ప్యాకింగ్ చేయడం, నిల్వ చేయడం వంటి కార్యక్రమాలకు అవసరమైన మౌలిక వసతులు కలిగిన కేంద్రం. దీని ద్వారా పండ్లు, కూరగాయలు నాణ్యతగా మార్కెట్లోకి చేరి మంచి ధర దక్కుతుంది. రైతుల ఆదాయంలో గణనీయమైన పెరుగుదల సాధించవచ్చు. చిన్న మరియు మార్జినల్ రైతులకు ఇది మరింత అనుకూలంగా ఉంటుంది,” ఆయన వివరించారు. “ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి రైతు ఈ పథకాల ద్వారా లాభపడాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకోవడమే కాకుండా, పంటల నాణ్యతను మెరుగుపరచి మార్కెట్లో మంచి ధర పొందే దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నవంబర్ 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.”

## పోలీసుల అమరవీరుల వారోత్సవాల ముగింపు రోజున భారీగా కొవ్వొత్తుల ర్యాలీ



ఆదోని, అక్టోబర్ 31 (అనంత ప్రభ)

వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రటరీ, మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆదేశాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం భాగంగా మెడికల్ కాలేజ్ పిపిపి విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదోనిలో భారీ ఎత్తున నిర్వహించబడింది.

ఈ కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీ, మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఉలిద్ర యేసేబు, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలు, అలాగే పెద్ద ఎత్తున విద్యార్థులు మరియు యువత పాల్గొన్నారు.

మాట్లాడుతూ

ప్రజల నిధులతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించడం ప్రజాహితానికి విరుద్ధమని, ప్రభుత్వం వెంటనే పిపిపి విధానాన్ని రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు.

ఫయాజ్ అహ్మద్ మాట్లాడుతూ

వైద్య విద్య అందరికీ అందుబాటులో ఉండాలి, ధనవంతులకే పరిమితం కాకూడదు. వైఎస్సార్ ఆలోచన ప్రకారం ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత. అందుకే ఈ ప్రజా ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి” అన్నారు.

ముగింపు సందర్భంగా విద్యార్థులు, పార్టీ నాయకులు కలిసి భారీ స్థాయిలో సంతకాల సేకరణ చేపట్టి, ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు

## పీఏబీఆర్ డ్యామ్ అక్రమ మైనింగ్ వ్యవహారంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే



కూడేరు, అక్టోబర్ 31 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు పిఏబిఆర్ డ్యామ్ ప్రధాన కట్ట కు తూర్పు, పడమర న నల్లగుట్టకు డ్యామ్ ఆనకట్ట నిర్మితమై ఉంది. డ్యామ్ పరిసర ప్రాంతం నల్ల గుట్ట లో మైనింగ్ నిషేధం ఉన్నప్పటికీ అధికార పార్టీ అండదండలతో ప్రభుత్వా నిబంధనలను ఉల్లంఘించి డ్యామ్ గుట్టలో అక్రమ మైనింగ్ వ్యవహారం యదేచ్ఛగా కొనసాగుతుందని నల్ల గ్రానైట్ అక్రమ మైనింగ్ ను వెంటనే ఆపాలని, అక్రమ మైనింగ్ కు సహకరించిన పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని శుక్రవారం రోజున ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి జిల్లా కలెక్టర్ ని కోరారు. సర్వే నంబర్ 127 లో నల్లగుట్ట అక్రమ మైనింగ్ వ్యవహారం డ్యామ్ రక్షణకు ప్రమాదకరంగా తయారైందని దాదపు 10 కోట్ల రూపాయలు విలువ చేసే గ్రానైట్ ని అధికార పార్టీ అండలేనిది ఈ అక్రమ మైనింగ్ వ్యవహారం చెయ్యలేరన్నది జగమెరిగిన సత్యం అయితే ఇప్పటికే కర్నూలు, డోన్, బెంగళూరు ప్రాంతాలకు యదేచ్ఛగా తరలించి వేశారని ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించిన అధికార తెలుగుదేశ పార్టీ అండతోనే ఈ అక్రమం వ్యవహారం అంతా జరుగుతోందని అక్కడ మైనింగ్ చేసే ప్రాంతంలో అక్రమ మైనింగ్ దారుల ను ఎవరైనా ప్రశ్నిస్తే తేదేపా పెద్దల పేర్లు చెబుతున్నారని ఈ అక్రమ నల్ల గ్రానైట్ వ్యవహారంపై తహసీల్దారును వివరణ అడగగా తహశీల్దారు మా అనుమతులు లేవని ఇది అక్రమం అని స్పష్టంగా చెప్పినప్పటికీ అధికార దురహంకారంతో విచ్చలవిడిగా అక్రమ మైనింగ్ చేస్తున్నారని ఆర్థిక శాఖ మంత్రి మంత్రి పయ్యావుల కేశవ్ గ్రామానికి కూత వేట దూరంలో సమీపాన ఆనుకొని ఉన్న పీఏబీఆర్ డ్యాం నల్లగుట్టలో ఈ అక్రమం మైనింగ్ యథేచ్ఛగా జరిగిందని పిఏబిఆర్ నల్లగుట్ట అక్రమ మైనింగ్ వల్ల డ్యామ్ దెబ్బ తింటే చుట్టు ప్రక్కల గ్రామాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇంత జరుగుతా ఉన్నా కనీసం మైనింగ్ అధికారులు కానీ పోలీస్ స్టేషన్ ముందే తరులుతా ఉన్న పోలీస్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నరని దాంతో పోలీస్ అధికారుల సహకరిస్తున్నారన్న అనుమానాలు లేకపోలేదని ఈ అక్రమ మైనింగ్ వ్యవహారం అంతా నీకింత నాకింత అన్నట్టుగా లోపాయి కారి ఒప్పందం చేసుకొని అక్రమ మైనింగ్ వ్యవహారం జోరుగా సాగిస్తున్నారని , మైనింగ్ చేయడానికి నిషేధం ఉన్న పీఏబీఆర్ డ్యాం గుట్ట లో అక్రమ మైనింగ్ కు సహకరించిన, అక్రమంగా గ్రానైట్ తరలించిన తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులో నమోదు చేసి ఈ అక్రమ మైనింగ్ ను ఆపాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు

## తోపుదుర్తి మోక్షిత విష్ణు ప్రియా రెడ్డి వివాహ ఆహ్వాన పత్రిక



ఆత్మకూరు, అక్టోబర్ 31 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం సింగంపల్లి గ్రామంలో శుక్రవారం రోజున రాప్తాడు ఇంచార్జ్ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్న కుమారుడు తోపుదుర్తి సిద్ధార్థ రెడ్డి వాళ్ల పెద్దనాన్న రాజశేఖర్ రెడ్డి మోక్షిత విష్ణు ప్రియా రెడ్డి వివాహం 23-11-2025 తేదీన జరుగు వివాహ ఆహ్వాన పత్రికలను తోపుదుర్తి సిద్ధార్థ రెడ్డి సింగంపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ఇల్లు ఇల్లు తిరుగుతూ వైసిపి కుటుంబ సభ్యులకు మరియు ఇంటింటికి వివాహ ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## కార్తీక మాసోత్సవాల సందర్భంగా మొక్కలను పంపిణీ చేసిన ఫారెస్ట్ అధికారిని నీలవేణి




కూడేరు, అక్టోబర్ 31 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని శుక్రవారం రోజున కార్తీక మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ఫారెస్ట్ నర్సరీలో జాగృతి ఫౌండేషన్ విద్యార్థి, విద్యార్థినిలు స్కూలు ఉపాధ్యాయులతో కలిసి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నీలవేణి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్తీక వన సమారాధన ప్రోగ్రాం కూడేరు నర్సరీ అక్బర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నీలవేణి, మరియు తేజేశ్వర్ రెడ్డి, జాగృతి స్కూల్ విద్యార్థులు మరియు టీచర్లు పాల్గొన్నారు

## సిపిఐ జాతీయ కార్యదర్శి ఎన్నికైన కే రామకృష్ణ




శింగనమల, అక్టోబర్ 31 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో సిపిఐ జాతీయ కార్యదర్శి ఎన్నికైనందుకు కే రామకృష్ణ పూల మొక్క ఇచ్చి అభినందనలు తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి జగదీష్ ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు విశ్వబ్రాహ్మణ లక్ష్మీనారాయణ జిల్లా నాయకులు సిరాజు పాల్గొన్నవారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏపీ హెచ్ ఎస్ జి రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, అక్టోబర్ 31 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి గుమ్మ రాజు వారి కృష్ణారావు ( సీనియర్ పాత్రికేయుడు ) కుమారుని వివాహ ఆహ్వానం మేరకు సాయి తేజ థియేటర్ ఎదురుగా ప్రియతమా గార్డెన్స్ లో నూతన వధూవరులు తరుణ్, జాహ్నవి రిసెప్షన్ కి హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి ఆయనతోపాటు సమాచార హక్కు జిల్లా ఉపాధ్యక్షుడు కోటే గంటి నబి రసూల్ మరియు ఉపాధ్యాయులు

## ప్రశాంతి నిలయంలో కొత్త సెక్యూరిటీ వింగ్ సిఐ.గా బాలసుబ్రమణ్యం రెడ్డి



పుట్టపర్తి, అక్టోబర్ 31 (అనంత ప్రభ)

ప్రశాంతి నిలయంలో కొత్త సెక్యూరిటీ వింగ్ సిఐ.గాబాలసుబ్రమణ్యం రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

పుట్టపర్తి ప్రజలకు సుపరిచితుడైన ఆయన, గతంలో సిఐ.గా పనిచేసి విశేష సేవలు అందించిన అధికారి.

ఇప్పుడు మళ్లీ ప్రశాంతి నిలయంలో బాధ్యతలు చేపట్టడం పట్ల సిబ్బంది, అధికారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇంతకుముందు స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహించి, సమర్థతతో పనులు పూర్తి చేసిన సినియర్ అధికారి బాలసుబ్రమణ్యం రెడ్డి,ఇప్పుడు ప్రశాంతి నిలయం భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసామన్నారు.

AP 4PG 01 11 2025 SATURDAY qxp_Layout 1 31-10-2025 10:22 PM Page 3









## బరువు తగ్గాలనుకునే వారికి మునగాకు పొడి దివ్యౌషధం



మునగలో విటమిన్లతో పాటు లవణాలు, యాంటీ యాక్సిడెంట్లు సమృద్ధిగా వుంటాయి. పోషకలేమితో బాధపడేవారికి మునగ మంచి ఔషధం. మునగాకుల్లో వుండే 46 రకాల సహజ యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను, కాలేయ సంబంధిత వ్యాధుల్ని, అల్జీమర్స్, అల్సర్లను అదుపు చేస్తాయి. కీళ్ళనొప్పులను తగ్గించడంలోను మునగ ముందుంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగాకుపొడి మంచిది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

మునగ గాయాలను త్వరగా మానేలా చేస్తుంది. పోషకాహారం తగినంత అందని బాలింతలకు గర్భిణీలకు మునగాకు పొడి దివ్యౌషధంలా పనిచేస్తుంది. మునగాకులో ఇనుము అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఆహారంలో మునగాకును రోజూ ఆహారంలో చేర్చుకోవాలి.

ఎండిన మునగ గింజల పొడి.. నీటిలోని మలినాలను తొలగించేందుకు ఉపయోగపడుతుంది. ఈ గింజల నుంచి తీసిన నూనెను కొన్ని రకాల వ్యాధులను అదుపు చేసేందుకు వాడుతారు. సుగంధ ద్రవ్యాలు, నూనెల తయారీలోను ఉపయోగిస్తారు.

## నిమ్మ ఆకుల్లో ఔషధ గుణాలు..



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.
మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## కాలేయానికి అద్భుత ఔషధం గుమ్మడికాయ



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.
మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## గులాబీ ఔషధ గుణాలు, ఇవి తెలుసా?



పువ్వుల్లో అందమైన పువ్వు గులాబీ అని వేరే చెప్పక్కర్లేదు. ఈ గులాబీ అందానికే కాదు ఔషధంగా కూడా మేలు చేస్తుంది. గులాబీలో ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి.
చర్మం ఎరుపుదనాన్ని, కమిలినట్లుండే చర్మానికి ఉపశమనం కలిగిన్తుంది. అంటువ్యాధులను నివారించడానికి, చికిత్స చేయడానికి సఎ–ేయపడుతుంది. ఇది యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. కోతలు, మచ్చలు, కాలిన గాయాలను నయం చేస్తుంది. మానసిక స్థితిని దృఢపరుస్తుంది. తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇవే కాకుండా%ౌా% బాదంపాలతో గులాబీ రేకులు కలిపి తీసుకుంటుంటే రక్తపోటు తగ్గిపోతుంది. గులాబీ రేకుల్ని కొబ్బరి నూనెతో కలిపి వేడిచేసి చల్లారిన తర్వాత తిలకంగా పెట్టు కుంటే మెదడు చల్లబడటమే కాక జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గులాబీలని హృద్రోగులు ఉన్న ప్రదేశంలో ఉంచితే వాటి నుంచి వచ్చే పరిమళం రోగాన్ని ఉపశమింప చేస్తుంది. గులాబీ పువ్వుల నుండి ఆవిరి ద్వారా తీయబడిన నూనె, గులాబీ అత్తరుని పరిమళ ద్రవ్యాలలో కొన్ని శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. గులాబీ నూనె నుండి తయారయ్యే రోజ్ వాటర్‌ను వాడటం మనకు తెలిసిన విషయమే. గులాబీ పండ్ల నుండి తయారయ్యే గులాబీ పండు గింజ నూనెను, చర్మ మరియు సౌందర్య సంబంధ ఉత్పత్తులలో వాడుతారు.

## కాఫీ మిమ్మల్ని కాపాడుతుంది - రోజుకు ఇన్ని కప్పులు తాగితే ఆ రోగాలన్నీ పరార్

కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల చాలా నష్టాలున్నాయని ఇప్పటివరకు ప్రాచుర్యంలో ఉన్న మాట. కాఫీ, టీలు చెడు అలవాట్లుగా కూడా పరిగణిస్తారు. "కనీసం కాఫీ అలవాటు కూడా లేదు" అని ఎటువంటి చెడు అలవాట్లు లేకపోవడానికి గుర్తుగా చెబుతుంటారు. అయితే ఈ వాదలన్నింటికి తెర దించే రోజు త్వరలో రాబోతోందని కొత్త అధ్యయనాలు చెబుతున్నాయి. అసలు కాఫీ ఎలా, ఎంత మోతాదులో తాగాలో తెలుసుకుందాం.



◉ రోజుకు మూడు కప్పుల కాఫీ వల్ల అనారోగ్య ప్రమాదాలను తగ్గించవచ్చని స్వీడన్ నిపుణులు తెలుపుతున్నారు.

◉ రక్తంలో ఎక్కువ స్థాయిలో కెఫిన్ ఉన్నపుడు స్థూల కాయం, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాలు తగ్గుతాయట.

క్యాలరీలు లేని కెఫిన్ కలిగిన పానీయాలు బరువు తగ్గించడంలో మంచి ఫలితాలను ఇస్తాయట. కానీ ఈ విషయం గురించి మరింత విపులంగా పరిశోధన సాగాలని స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ సుసన్నా లార్సన్ అభిప్రాయపడ్డారు. వారి పరిశోధనల్లో కెఫిన్ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని తేలిందని లారెన్స్ వివరించారు.

ఇండిపెండెంట్ గా కొంత మంది నిపుణుల చేసిన అధ్యయనాల్లో ఈ ఫలితాలకు బలాన్నిచ్చే ఆధారాలు లభించాయట. కెఫిన్ శరీరంలో జీవక్రియలను 3 నుంచి 11 శాతం వరకు పెంచుతుందని ఈ అధ్యయనాలు వెల్లడి చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్, స్థూల కాయ సమస్యలు చాలా పెద్ద హెల్త్ బర్డెన్ గా పరిణమించాయి. స్థూలకాయం డయాబెటిస్ కి మూల కారణం కావచ్చు కూడా.

కాఫీ శరీరంలో కొవ్వును గణనీయంగా తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు తగ్గడం వల్ల డయాబెటిస్ ప్రమాదం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల నిజంగానే స్లిమ్ గా ఉండగలరా అనే విషయాన్ని భవిష్యత్తులో జరిగే పరిశోధనలు కచ్చితంగా నిర్ధారిస్తాయని ఈ అధ్యయనంలో పనిచేసిన ఇంపీరియల్ కాలేజ్ లండన్‌లోని క్లినికల్ సైంటిస్ట్ డాక్టర్ డిపెండర్ గిల్ వివరించారు.

బరువు తగ్గొచ్చనే ఆశతో కాఫీ, టీలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కెఫిన్ తో వచ్చే దుష్ప్రభావాల బారిన పడే ప్రమాదం ఎప్పటికి పొంచి ఉంటుందని కూడా డాక్టర్ గిల్ అంటున్నారు. "కాఫీ వినియోగం పెరిగితే కొంత మందిలో నిద్ర సమస్యలు రావచ్చు. కొంత మందిలో పాల్పిటేషన్లు కలిగించవచ్చు, ఈ అధ్యయనాన్ని అనుసరించి కాఫీ వినియోగం పెంచడం అంత మంచిది కాదు" అని డాక్టర్ గిల్ సలహా ఇస్తున్నారు. ఇక ముందు ఈ విషయం మీద జరిగే పరిశోధనలకు వారి అధ్యయనం మార్గదర్శనంగా ఉంటాయని అంటారు.

## టమాటో సూప్ ఆరోగ్యానికి ఎంతో మంచిది

కావాల్సిన పదార్థాలు
టమోటా - పావు కిలో
బిర్యానీ ఆకు - ఒకటి
అల్లం తరుగు - అరస్పూను
పచ్చిమిర్చి - ఒకటి
ఉప్పు - రుచికి సరిపడా
గరం మసాలా - అర స్పూను
వెల్లుల్లి తరుగు - అర స్పూను
జీలకర్ర - అర స్పూను
నూనె - ఒక స్పూను
కొత్తి మీర తరుగు - ఒక స్పూను

టమాటోలలో పోషకాలు అధికం వీటిని తినడం వల్ల శరీరానికి అన్ని విధాలా మంచిది. టమాటో సూప్‌ను అప్పుడప్పుడు చేసుకుని తింటే ఎంతో మంచిది. వైరల్ ఫీవర్లు వస–్తున్న కాలంలో టమాటో సూప్ తాగడం చాలా ముఖ్యం. జలుబు, దగ్గు కూడా ఈ సూప్ వల్ల తగ్గుతుంది. ఇది కేవలం పెద్దలకే కాదు, పిల్లలకు కూడా ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. చేయడం కూడా చాలా సులువు. పెద్దగా కష్టపడక్కర్లేదు. ఒకసారి ప్రయత్నించి చూడండి.



తయారీ ఇలా
1. టమోటోలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి.
2. స్టవ్ పై కళాయి పెట్టి టమోటో ముక్కలు, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి, ఉప్పు వేసి మగ్గించాలి.
3. కళాయితే మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.
4. తరువాత మూత తీసి గరం మసాలా కూడా వేయాలి.
5. ఈ మిశ్రమాన్ని మీడియం మంట మీద 20 నిమిషాల పాటూ ఉడికించాలి.
6. మరొక కళాయిలో అరస్పూను వేసి జీలకర్ర, బిర్యానీ ఆకు వేసి వేయించాలి.
7. ఆ మిశ్రమాన్ని టమాటో గుజ్జులో వేయాలి. పైన కొత్తిమీర తరుగును చల్లాలి.

ఆరోగ్యానికి....
టమోటోలలో మన శరీరానికి అవసరమైన యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఈ టమోటో సూప్ బ్రేక్ ఫాస్ట్ సమయంలో తిన్నా మంచిదే. ఈ సూప్‌ను తరచూ తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న టాక్సిన్లను తొలగిస్తుంది. క్యాన్సర్ తో పోరాడే శక్తి శరీరానికి ఇస్తుంది. టోమాటోలు, మసాలా దినుసులతో రూపొందించే ఈ సూప్ గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. మధుమేహం ఉన్న వారికి ఈ సూప్ మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె జబ్బులు, మెదడు వ్యాధులు ఉన్న వారు టమోటో సూప్ తరచూ తాగితే ఎంతో మేలు. మహిళలు కచ్చితంగా ఈ సూప్ తాగాలి. ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. టొమాటోలో ఉండే లైకోపీన్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. లైకోపీన్ వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది.

## తాటి ముంజలను తింటే ఏమవుతుందో తెలుసా?

వేసవి దాహార్తిని తీర్చుకోవడానికి సహజ సిద్ధంగా ప్రకృతి ప్రసాదించిన వరం తాటి ముంజలు. వీటినే ఐస్ యాపిల్స్ అంటుంటారు. వేసవి కాలంలో మాత్రమే ఇవి లభిస్తాయి. విటమిన్లు, కేలరీలు అధికంగా ఉండే వీటిని తీసుకోవడంవల్ల శరీరానికి చలువ చేస్తాయి. వీటిని వేసవిలో తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. కల్తీ లేకుండా మనకు లభించేవి ఇవొక్కటేనని, కాబట్టి వీటిని తప్పకుండా తినాలని చెబుతున్నారు. ఏ, బీ, సీ విటమిన్లతోపాటు పొటాషియం, ఐరన్, జింక్, ఫాస్పరస్ వంటి పోషకాలు శరీరానికి అందుతాయి.

ముఖంపై మొటిమల నుంచి ఉపశమనం పొందాలంటే తాటి ముంజలను తినాలి. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఎముకలను ధృఢంగా చేస్తాయి. కొవ్వును కరిగిస్తాయి. శరీర బరువును తగ్గించడంలో తోడ్పడతాయి. రోగ నిరోధకశక్తిని పెంచడమే కాకుండా శరీరానికి చల్లదనాన్నిస్తాయి. మనిషి శరీరంలోని ఉష్ణోగ్రతలు తగ్గి జీర్ణక్రియ బాగా జరుగుతుంది. కాలేయ సంబంధిత సమస్యలు





తగ్గుతాయి. శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగించడంలో దోహదపడటంతోపాటు కేన్సర్ కణాల నిరోధానికి బాగా ఉపయోగపడతాయి.


వేసవిలో ఎండలవల్ల సహజంగా వచ్చే విరేచనాలు, అలసట, నీరసం, వాంతులు తాటి ముంజలు తినడం వల్ల తగ్గుతాయి. ట్యూమర్, బ్రెస్ట్ కేన్సర్ కణాలను అభివృద్ధి చేసే పెట్రో కెమికల్స్, ఆంథోసైనిన్ లాంటి వాటిని ముంజలు నిర్మూలిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రిన్లను సమతూకం చేస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచడంలో తోడ్పడతాయి.

AP 4PG 01 11 2025 SATURDAY qxp_Layout 1 31-10-2025 10:22 PM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com